

సదస్సులో మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు, పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

ఆందోళనలో 'ఫ్లెక్సీ' యజమానులు

- 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం
- ప్రత్యామ్నాయం చూపని సర్కారు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఫ్లెక్సీ వ్యాపారాలపై దెబ్బ పడనుంది. ఈ నెల 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం విధించడంతో ఫ్లెక్సీ దుకాణాల యజమానులు ఆందోళనలో పడ్డారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకపోవడంతో ఆ రంగం భవిష్యత్తు అయోమయంగా మారనుంది...

ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆగస్టు 26న విశాఖపట్నం ఎయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'పార్లే ఫర్ ది ఓషన్స్' సంస్థతో ఎంఒయు సందర్భంగా ప్రసంగిస్తూ ఆ వేదిక నుంచే రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించారు. ప్లాస్టిక్ కాలుష్యం నియంత్రణలో గుడ్డలతో చేసిన ఫ్లెక్సీలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే పలు కారణాలతో ఆ నిషేదాన్ని ఈ నెల 26 నుంచి అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కర్నూలు నగరంలోనే ఫ్లెక్సీలను ప్రింట్ చేసే మిషన్లు ఉన్న దుకాణాలు 16 ఉన్నాయి. ప్రింటింగ్, డిజైనింగ్‌పై ఆధారపడి నగరంలో 500 మంది వరకూ జీవిస్తున్నారు. జిల్లాలోని ఆదోని, ఎమ్మిగనూరు వంటి పట్టణాల్లోనూ ఈ ఫ్లెక్సీ రంగం విస్తరించింది. జిల్లా వ్యాప్తంగా ఈ రంగంపై ఆధారపడి దాదాపు వెయ్యి మంది వరకూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ ఫ్లెక్సీల ప్రింటింగ్ కోసం ప్లాస్టిక్‌లో ఒక రకమైన పాలీ వినైల్ క్లోరైడ్ (పివిసి) షీట్లను ఉపయోగిస్తున్నారు. పెరుగుతున్న ఫ్లెక్సీల వ్యాపారానికి అనుగుణంగా రూ.లక్షలు పెట్టి కొత్తగా ప్రింటింగ్ మిషన్లు కొని వ్యాపారాలు పెట్టుకున్నారు. ప్రింటింగ్ కోసం వాడే షీట్లు, కెమికల్స్ కోసం కూడా రూ.లక్షల పెట్టుబడి పెట్టారు. ప్లాస్టిక్ వాడకూడదన్న ప్రకటనలో ప్రస్తుతం వ్యాపారుల దగ్గర ఉన్న పివిసి షీట్లు, కెమికల్స్ నిరుపయోగంగా మారనున్నాయి. ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని, దిగుమతి చేసుకున్నా దాని విలువ ప్లాస్టిక్ ఫ్లెక్సీల ముడి సరుకు కంటే 200 శాతం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న మిషన్లు ఏవీ క్లాత్‌పై ప్రింట్ వేయడానికి పనికి రావని, మొత్తం మిషన్లన్నీ మార్చేయాల్సి వస్తుందని అంటున్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలను బ్యాన్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను చూపకపోవడంతో యజమానుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ప్లాస్టిక్ బ్యాన్ చేసాకా ఫ్లెక్సీల కోసం ఏ వాడాలన్న దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని యజమానులు అంటున్నారు. నిషేధం అమల్లోకి వచ్చేలోగా ప్రభుత్వం ఏదో ఒక విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని కొందరు నాయకులు హామీ ఇచ్చినా ప్రభుత్వం ఆ వైపుగా చర్యలేమీ చేపట్టక పోవడంతో ఫ్లెక్సీ రంగం భవిష్యత్తు అయోమయంగా మారింది. ఆ రంగంపై ఆధారపడి బతికే వ్యాపారులు, కార్మికులపై ప్రభావం పడనుంది.

అప్పు చేసి మరీ...

రాజకీయాల్లో చిన్న స్థాయి నాయకులు కూడా వివిధ సందర్భాల్లో ఫ్లెక్సీలు వేయించుకుంటుం డటంతో ఫ్లెక్సీల వ్యాపారానికి గిరాకీ పెరిగింది. దీంతో చాలా మంది నిరుద్యోగులు అప్పులు చేసి మరీ ఫ్లెక్సీ ప్రింటింగ్ ల్యాబ్‌లు నెలకొల్పారు. రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ రుణాలుగా తీసుకున్నారు. ఉన్న ఫలంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీ ప్రింటింగ్‌పై బ్యాన్ విధించడంతో ఈ అప్పులు ఎలా తీర్చుకోవాలన్న ఆందోళన కొందరు వ్యాపారుల్లో నెలకొంది.

భారీగా జరిమానాలు

ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేదం అమల్లోకి వచ్చిన తరువాత ప్లాస్టిక్ ఫ్లెక్సీ దొరికితే దుకాణదారులకు భారీగా జరిమానాలు విధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఒక చదరపు అడుగు ప్లాస్టిక్ ఫ్లెక్సీ దొరికినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి రానుంది. మొదటి సారి దొరికితే రూ.50వేలు, రెండో సారి దొరికితే రూ.లక్ష జరిమానాతో పాటు దుకాణాన్ని కూడా సీజ్ చేస్తామని అధికారులు చెబుతున్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ అమలుకు మరో పోరాటం

కెవిపిఎస్ సద్దస్సులో వక్తల హెచ్చరిక

ప్రజాశక్తి-కర్నూల్ కార్పొరేషన్

ఎస్‌సి, ఎస్‌టి, సబ్‌ప్లాన్‌ను యథాతదంగా అమలు చేయక పోతే మరోపోరాటం చేయక తప్పదని ఆయా ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు హెచ్చరించారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని కోరుతూ దళిత గిరిజన ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల సదస్సు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు బాపూజీ నగర్ రామాలయం వెనుక ఉన్న ఎస్‌సి కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. ఎపిడికెఎస్ జిల్లా నాయకులు ఆర్.పెద్దబాబు అధ్యక్షతన జరిగిన సదస్సును ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు, సమాచార హక్కు ఉద్యమకారులు ఎన్.కె.జయన్న, ప్రముఖ సామాజిక విశ్లేషకులు కొమ్ముపాలెం శ్రీనివాస్, రిటైర్డ్ డిఎస్‌పి జయచంద్రుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, బిఎస్‌పి జిల్లా నాయకులు కరుణాకర్, ఎంఆర్‌పిఎస్ (దండు) జిల్లా అధ్యక్షులు సుభాకర్, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి చింతల మహేష్, ఎంఆర్‌పిఎస్ (పేరుపోగు) జిల్లా అధ్యక్షులు కిరణ్, మాల మహానాడు (జూపూడి) జిల్లా అధ్యక్షులు హుస్సేన్, మాల మహానాడు (కారెం) జిల్లా అధ్యక్షులు మల్లేష్, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ పుల్లారెడ్డి మాట్లాడారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజల మధ్య సామాజిక ఆర్థిక సమానత్వం తీసుకురాలేని పాలకుల అసమర్థతకు వ్యతిరేకంగా నేటికి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి దళిత గిరిజనులకు పట్టింద న్నారు. దళిత గిరిజనుల ప్రత్యక్ష ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా, దళితవాడల అభివృద్ధి కోసం పోరాడి సాధించుకున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం సైతం ఈనెల 24తో కాల పరిమితి ముగియబోతోందన్నారు. నిజంగా అణచివేయబడ్డ తరగతులపై ప్రేమ ఉండే పాలకులు ఇప్పటికి కూడా మాట్లాడటం లేదంటే.. వారి కపట ప్రేమ తేట తెల్లమయిందన్నారు. చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయించుకు నేందుకు మరో సామాజిక యుద్ధాన్ని అయినా సరే చేద్దామని పిలుపునిచ్చారు. ఐద్వా, వ్యకాసం, ఆవాజ్, డివైఎఫ్ఐ, కెజిబిఎస్, స్కావెంజర్స్ కార్మిక హక్కుల పోరాట సంఘం, దళిత మహిళా సంఘం, రజక వృత్తిదారుల సంఘం, చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శులు అలి వేలమ్మ, నారాయణ, సుభాన్, నగేష్, కృష్ణ, గురు స్వామి, ఉసేనమ్మ, శేషాద్రి, ఆంథోని, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు విజయమ్మ, సహాయ కార్యదర్శి రాజు మాట్లాడుతూ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయడం కోసం వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆర్డినెన్స్ తీసుకురావాలని అందుకు జిల్లా వ్యాప్తంగా ఉండే ఎమ్మెల్యేలకు వినతులను ఇస్తామన్నారు. రేపు 23న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు సంఘాలు రాజకీయ పార్టీలతో కలిసి ఉద్య మిస్తామన్నారు. 26న గణతంత్ర దినోత్సవం వరకు ఎదురుచూసి అప్పటికి ఆర్డినెన్స్ తీసుకుని రాక పోతే.. 26న అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఆ తరువాత మరింత తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చ రించారు. కెవిపిఎస్ కర్నూలు రెండు నగర కమిటీల అధ్యక్షులు యేసు రాజు, రమణ, సిఐటియు జిల్లా నాయకులు విజయ్, కాటికాపర్ల సంఘం నాయకులు నాగప్ప, నాయకులు చక్రపాని, రామాంజనేయులు, సామ్యూల్, వెంకటస్వామి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలి : సిపిఐ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలునగర శివారులో నిర్మించిన టిడ్కోగృహాలను లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం టిడ్కోగృహాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో సొంతింటి కల నెరవేరే విధంగా పేద ప్రజల నుండి రూ.20 వేలు, రూ.50, వేలు రూ.లక్ష డిపాజిట్లు తీసుకొని టిడ్కో గృహాలను నిర్మిస్తే ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి తీసుకోకుండా లబ్ధిదారులందరికీ ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి నాలేగేళ్లయినా ఇండ్లకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కర్నూలు నగరంలో 10,400 టిడ్కో గృహాలే కాకుండా మరొక పదివేల ఇందిరమ్మ గృహాలు మౌలిక వసతులు లేక లబ్ధిదారులకు అందించలేకపోయారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ వైపున ఆలోచించి ఉంటే ఈరోజు కర్నూలు నగరంలో 20వేల మంది పేద ప్రజలకు గృహాలు వసతి కలిగి ఉండేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టిడ్కో లబ్ధిదారులకు అందించాలని, జగనన్న కాలనీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ. 1,80,000 బేస్మెట్ నిర్మించుకోవడానికి కూడా సరిపోదని, లబ్ధిదారులకి గృహ నిర్మాణాల కోసం రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, ఇసుక, సిమెంటు ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని చెప్పారు. జగనన్న కాలనీలో పేద ప్రజలకు ఇస్తున్న ఇంటి స్థలాలు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇచ్చి పేద ప్రజలు కూడా గౌరవంగా ఇల్లు నిర్మించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. ఈనెల 30న ఎమ్మార్వోలకు, ఆర్‌డిఓలకు వినతి పత్రాలు ఇవ్వడం, ఫిబ్రవరి 6వ తేదీన 26న జిల్లాకలెక్టర్ కార్యాలయాల దగ్గర వేలాదిమంది లబ్ధిదారులతో ధర్నా చేస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 22న విజయవాడలో మహాధర్న నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి ఎ.శేఖర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్. రసూల్ ,నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి , అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

జిజిహెచ్‌లో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలులో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కె.శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ఈ నెల 18 నుండి 24 వరకు 'స్వచ్ఛత పఖవాడ 2023 కార్యక్రమంను నిర్వహిసా_మని తెలిపారు. స్వచ్ఛత పఖవాడా 2023 మంచి సమరయుడు (గుడ్ సమరిటన్) గా యాక్సిడెంట్ బాధితులకు సహాయం అందించుదాం - ప్రాణాలు కాపాడుదాం అని కర్నూల్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన గంట (గోల్డెన్ అవర్) లోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందిస్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్థంగా, స్వచ్ఛందంగా సహాయం అందించి, దగ్గరలోని హాస్పిటల్‌కు చేర్చేవారు. 1-10 బాధితునికి సహాయపడుట ఎంవి చట్టం, 1988 ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ "గుడ్ సమరిటన్" లకు పోలీస్ నుండి ఇబ్బందులు ఉండవన్నారు. ఎటువంటి సివిల్, క్రిమినల్ చర్యలు మీ పై ఉండవన్నారు. రోడ్డు ప్రమాదంలో ఎవరైనా గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి వచ్చి వారికి చికిత్స అందించడానికి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన డెత్ రేటు తగ్గుతుందని, మనం ఒకరికి సహాయం చేసిన వారమవుతామని తెలిపారు. మీరు ఎవరైనా పేషెంట్‌కు హాస్పిటల్‌కు తీసుకొని వస్తే ఎటువంటి హాస్పిటల్ బిల్లులు , మందుల ఖర్చులు చెల్లించనవసరం లేదన్నారు. మీరు వారికి సహాయం చేసి వారి ప్రాణాలు కాపాడిన వారవు తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్టు కమిషనర్ కంతేటి శ్రీధర్, కర్నూలు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర కుమార్, కర్నూలు ఆర్‌టిఒ .రమేష్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివబాల నాగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కె.శ్రీధర్

జిపిఎస్ పద్ధతిని వ్యతిరేకించాలి

ఎపి మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెన్‌టేటివ్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెన్‌టేటివ్స్‌కు ఉన్న జిపిఎస్ సిస్టం వల్ల కలిగిన అభద్రతా భావాన్ని మెడికల్ రేప్స్ వ్యతిరేకించాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువి. కృష్ణయ్య అన్నారు. ఆదివారం కార్మిక కర్షక భవన్‌లో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెన్‌టేటివ్స్ యూనియన్ కర్నూలు జిల్లా శాఖ వార్షిక సమావేశం యూనియన్ ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువి.కృష్ణయ్య మాట్లాడుతూ కార్మికులకు ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మందుల పరిశ్రమలను కొనసాగించాలని అన్నారు. మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టి ఎత్తివేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు మార్పుల పైన ఏ విధంగా పోరాడాలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు టివిఎస్. కోటేశ్వరరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బసవరాజు, సీనియర్ నాయకులు ప్రసాద్ శర్మ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెంకట్ పాల్గొని ఉపన్యసించారు. **నూతన కమిటీ ఎన్నిక :** 2023 నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మారుతి, సహాధ్యక్షులుగా ఖలీల్ , శివరంగా, ప్రధాన కార్యదర్శిగా శేషాద్రి, సహాయ కార్యదర్శులుగా రాఘవేంద్ర, షేక్షావలి, కోశాధికారి సురేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో 150 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

కొత్త కమిటీతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువి. కృష్ణయ్య , ప్రసాద్‌శర్మ, వెంకట్

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి

టిడిపి కార్యకర్తల రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కోడుమూరు

తెలుగు దేశం పార్టి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురష్కరించుకుని కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని పంచలింగాల గ్రామంలో టిడిపి నాయకులు ముందస్తుగా ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.. గ్రామ సర్పంచి మాధవికృష్ణయాదవ్, ఎంపిటిసికురువ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ ఎంపిపి డి.రాజవర్ధన్ రెడ్డి చిత్ర పట్టానికి ఎమాల వేసి నివాళులర్పించారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లోకేష్‌కు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో యువత యువగళం పేరుతో లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు మద్దతిచ్చి విజవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగరాజు, టిడిపి నాయకులు కాంతారెడ్డి, కృపదానం,ఎంపిటిసి మద్దిలేటి, బి.తాండ్రపాడు సర్పంచి జయన్న , లక్ష్మీకాంతరెడ్డి, ఎంకటేశ్వర్లు, మాజీ జడ్‌పిటిసి సంజీవరావు, మహ్మద్ రఫి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు ఇండస్ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి ఎపి అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జి.పుల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవయ్య, పిబివి. సుబ్బయ్య ,ఎల్.మాధవీలత, కేశవరెడ్డి పాల్గొన్నారు. కలపలతారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిరాయపు రామచంద్రారెడ్డి ఆయా పాఠశాల యాజమాన్యాల హెచ్‌ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

కల్పలతారెడ్డితో జి.పుల్లయ్య, మాధవీలత, పిబివి.సుబ్బయ్య

కానిస్టేబుల్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం : కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షా కేంద్రాలను ఆదివారం జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ పరిశీలించారు. కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసఫ్ కళాశాల , ఎ. క్యాంపు మాంటిస్సోరి స్కూల్, సిల్వర్ జూబ్లీ కళాశాల , కెవి సుబ్బారెడ్డి కళాశాలల పరీక్ష కేంద్రాలను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రిలిమినరీ రాత పరీక్ష జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 పరీక్ష కేంద్రాలలో 22 వేల 630 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. (పురుష అభ్యర్థులు 18,117 , మహిళా అభ్యర్థులు 4,513). అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాల్ ప్రాక్టిస్ లేకుండా గట్టి చర్యలు చేపట్టామన్నారు. ఎస్‌పి వెంట అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి. ప్రసాద్, డిఎస్‌పిలు వెంకటరామయ్య, యుగంధర్ బాబు, శ్రీనివాసులు,కెవి మహేష్, రాజ కుమార్ ఉన్నారు.

కానిస్టేబుల్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రభుత్వ డొల్లతనాన్ని కప్పిపుచ్చేందుకే జిఒ -1

మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మోసకారి సంక్షేమ పథకాలతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రభుత్వ డొల్లతనం, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత బయటపడుతున్నాయనే అక్కసుతో కక్షపూరితంగా జిఒ-01ను తీసుకొచ్చారని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో 19 లక్షల పెన్షన్లను పెంచితే జగన్ రెడ్డి ఈ 3.7సంవత్సరాల కాలంలో కేవలం రూ.10లక్షల పెన్షన్లను పెంచి ప్రచార ఆర్భాటం చేస్తున్నారని పేర్కొన్నారు. జిఒ1 తీసుకురావడంలో కందుకూరు ఘటనలో వైసిపి కుట్రకోణం ఉందన్నారు. వైసిపి వాళ్లే ఉద్దేశపూర్వకంగా అలజడి, తోపులాట సృష్టించారనే అనుమానాలున్నాయని అన్నారు. దీనిపై సిబిఐతో విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ఈ నిరంకుశ జిఒను తెచ్చారన్నారు. సభలు, ర్యాలీలు పెట్టకూడదంటూ జిఒ1 ఇచ్చిన వెంటనే ప్రభుత్వం రాజమండ్రిలో పెద్దఎత్తున ర్యాలీలు, సభలు ఏర్పాటు చేయడం నియంత విధానానికి నిలువుటద్దం అన్నారు. 5న రావులపాలెంలో ఎమ్మెల్యే చీర్లజగ్గిరెడ్డి బహిరంగ సభ నిర్వహించారని, 8న తూర్పుగోదావరిజిల్లా రాజమహేంద్రవరం గ్రామీణం కొంతమూరు సమీపంలోని గామన్ వంతె నుండి కోరుకొండ మండలం గాడాల మధ్య వైసిపి నేతలు భారీ ర్యాలీ నిర్వహించారని, ఇలా వైసిపి నేతలు సభలు, ర్యాలీలు సమావేశాలు నిర్వహించడం పట్ల జిఒ1 గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.

విద్యార్థిని గర్భం దాల్చడానికి కారకుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అన్నమయ్య జిల్లా కొత్త ఇందిరమ్మ కాలనీ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బాలిక గర్భం దాల్చడానికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కర్నూలు జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి ఎన్. అలివేలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని బిడ్డకు జన్మనిచ్చిన ఘటన ప్రజాశక్తి పత్రికలో ప్రచురితమైంది. గర్భం దాల్చడమే కాకుండా బిడ్డకు జన్మనిచ్చిన విద్యార్థిని పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపకుండా ఉన్న గురుకుల పాఠశాల యాజమాన్యం పైన తగిన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని గర్భం దాల్చి బిడ్డకు జన్మనిచ్చేంత వరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యం పైన, విద్యార్థి తరలిదండ్రుల నిర్లక్ష్యంగా ఉండడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. న్యాయ విచారణ జరిపి అందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకు గురుకుల పాఠశాలలో కూడా బాలికలకు భద్రత లేకుండా పోతుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఆ విద్యార్థినికి న్యాయం జరగకపోతే నాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

నారా లోకేష్‌ను కలిసిన టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర విజయవంతం అవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు. పాదయాత్ర చేపట్టినన్ని రోజులు ఆయనకు సంపూర్ణం ఆరోగ్యం కలిగి ఉండాలని కోరుకున్నట్లు భరత్ తెలిపారు. టిడిపికి ప్రజల నుండి ఊహించని రీతిలో మద్దతు లభిస్తోందని అన్నారు. కర్నూల్లో యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు భరత్ వివరించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు లోకేష్‌తో మాట్లాడినట్లు తెలిపారు. లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా సాఫీగా జరిగేట్లు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా పాదయాత్రలు చేసే హక్కు ఎవరికైనా ఉందన్నారు.

రాష్ట్ర క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి

ఏర్పాట్లను పర్యవేక్షించిన డిఇఒ

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

నేటి నుండి నిర్వహించే ఎస్‌జిఫ్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రంగా రెడ్డి జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి లక్ష్మయ్య తో పాటు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు గాను జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయులను కూడా డిప్యూటేషన్ పై నిర్వహణ కమిటీలలో నియమించి పోటీలను విజయవంతం చేయాలన్నారు. ఈనెల 23 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నగరంలోని మాంటిస్సోరి ఏ క్యాంప్ పాఠశాల, నగర శివారులోని ఆదర్శ విద్యా మందిర్ క్రీడా మైదానాలలో మూడు రోజులపాటు ఎస్ జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 17 వాలీబాల్ బాలబాలికల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వాలీబాల్ ,ఫెన్సింగ్, రగ్బీ క్రీడలను నియమ నిబంధనలననుసరించి ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. వివిధ జిల్లాల నుండి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే బాలబాలికలకు వేరువేరుగా విడిది సదుపాయాలు, వారి భోజన వసతికి ఎటువంటి లోపాలు తలెత్తకుండా జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని పోటీలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పోటీల నిర్వహణకు వివిధ పాఠశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లను డెప్యూట్ చేసుకున్నట్లు ఎస్‌జిఫ్ కార్యదర్శి లక్ష్మయ్య తెలిపారు.

ఈ నామ్ బిడ్డింగ్‌లో ఆదోని మార్కెట్ యార్డు అరుదైన రికార్డ్

- దేశంలోనే మొదటి స్థానం

ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈనామ్) బిడ్డింగ్‌లలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతుంది. రికార్డుస్థాయిలో వ్యాపార లావాదేవీలు నిర్వహించడమే కాదు బిడ్డింగ్‌ల్లో కూడా రికార్డులు తిరగరాస్తోంది. కోటి బిడ్డింగ్‌లతో ఆదోని మార్కెట్ యార్డు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 45.63 లక్షల బిడ్స్‌తో కర్నూలు యార్డు రెండోస్థానంలో ఉంది. 2017-18లో ప్రారంభమైన ఈనామ్ దేశవ్యాప్తంగా వెయ్యికిపైగా మండీ (మార్కెట్ యార్డు)ల్లో అమలవుతోంది. మన రాష్ట్రంలో 33 యార్డులు ఈనామ్ పరిధిలో ఉన్నాయి. ఆదోని యార్డు పరిధిలో ఇప్పటివరకు రూ.3,607.28 కోట్ల క్రయవిక్రయాలు ఆదోని యార్డు పరిధిలో మూడులక్షల మంది రైతులు, 503 మంది వ్యాపారులు, 429 మంది కమీషన్ ఏజెంట్లు ఉన్నారు. ఇక్కడ ప్రధానంగా పత్తి, వేరుశనగ, ఆముదం, పూలవిత్తనాల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఆదోని పరిధిలో 50కి పైగా స్పిన్నింగ్

మిల్స్ ఉండడంతో వ్యాపారులు ఆదోని మార్కెట్ యార్డులో ఈనామ్ టెండర్‌లో పాల్గొని పత్తికి పోటీపడి బిడ్డింగ్‌లు నమోదు చేస్తుంటారు. ఈనామ్ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు రాష్ట్రంలో ఈనామ్ పరిధిలో ఉన్న 33 మార్కెట్ యార్డుల్లో 64.29 లక్షల లాట్స్ మార్కెట్‌కు వచ్చాయి. వీటిలో ఒక్క ఆదోనిలోనే 11.34 లక్షల లాట్స్ ఉన్నాయి. ఈ సరుకు కోసం 300 మంది వ్యాపారులు పోటీపడగా, కోటి బిడ్డింగ్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా 2020-21లో 2.26 లక్షల లాట్స్ కోసం 18.39 లక్షల బిడ్డింగ్స్ నమోదయ్యాయి. యార్డు పరిధిలో ఇప్పటివరకు రూ.3,607.28 కోట్ల విలువైన 6.97లక్షల టన్నుల వ్యవసాయోత్పత్తుల క్రయవిక్రయాలు జరిగాయి. రెండో స్థానంలో నిలిచిన కర్నూలు ఏఎంసీలో ఇప్పటివరకు 45.63 లక్షల బిడ్స్ నమోదయ్యాయి. ఈ యార్డు పరిధిలో రూ.1,536 కోట్ల విలువైన 3.89 లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరిగాయి.

కోటి బిడ్డింగ్‌లను అధిగమించడం అరుదైన రికార్డు

- బి.శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి, ఆదోని మార్కెట్ యార్డు

దేశంలో మూడోస్థానంలో నిలిచిన రాజస్థాన్‌లోని కోట మండీలో 36 లక్షల బిడ్స్ నమోదయ్యాయి. అరుదైన రికార్డు కోటి బిడ్డింగ్‌లను అధిగమించడం అరుదైన రికార్డు. అనతికాలంలోనే ఈ ఫీట్‌ను సాధించిన తొలి యార్డుగా నిలవడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో యార్డు పరిధిలో కల్పించిన మౌలిక వసతుల వలన పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతోంది. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుండడంతోపాటు వ్యాపారులకు నాణ్యమైన సరుకు లభిస్తోంది.

వలస వెళుతున్న కౌతాళంలోని ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు

ఆగని వలసలు...!

- వంద కుటుంబాలు గుంటూరుకు ప్రయాణం

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలంలో వలసలు ఆగడం లేదు. రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో వలస బండ్లు కదులుతున్నాయి. వ్యవసాయ కూలీలు గుంటూరుకు పని కోసం తరలి వెళుతున్నారు. ఆదివారం కౌతాళం లోని ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు 100 కుటుంబాలు లారీ ద్వారా గుంటూరుకు ప్రయాణమ య్యారు. ఇక్కడ పనులు దొరకకపోవడంతో వలస వెళు తున్నట్టు వాపోయారు. ఇక్కడే ఉంటే పస్తులు ఉండాల్సిందే అని మరి కొంతమంది కూలీలు పేర్కొన్నారు. పిల్ల జలను పోషించుకోవాలంటే వలస వెళ్లడం తప్పదని వారు తెలిపారు. వలస పరంపరలు జిల్లా అధికారులు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు : సిపిఎం

ప్రజాశక్తి - హోళగుంద

కార్మికపై చిన్న చూపు తగదు, హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి లింగంపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాయడమే కాకుండా కార్మికులపై చిన్నచూపు తగదన్నారు. కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వంద సంవత్సరాల క్రితం ఉద్యోగులు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల అన్నిటినీ కాలరాస్తూ కార్మిక చట్టాలు మార్పు తెచ్చింది అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్పొరేట్ కంపెనీలో కార్మికులను బానిసలుగా మార్చడానికి పూనుకుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ చేతిలో పెట్టడం సరికాదన్నారు. కార్మిక హక్కులు కాపాడుకోవడానికి, శ్రమదోపిడిని అరికట్టడానికి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు ప్రజలకు అందనంత దూరంలో ఉన్నాయని భారంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పొరేట్ వ్యవస్థలకు కట్టిపెట్టడంలో ఉన్న ప్రేమ ప్రజలపై లేదన్నారు.

దస్తగిరి స్వామి టెంకాయల వేలం పాట

ప్రజాశక్తి - ఆస్పరి



వేలం పాట నిర్వహిస్తున్న దర్గా కమిటీ సభ్యులు

మండల పరిధిలోని ములుగుందం గ్రామంలోని శ్రీ దస్తగిరి స్వామి 267వ ఉరుసు సందర్భంగా ఆదివారం దర్గాలో పూజారులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో టెంకాయల వేలం పాట నిర్వహించారు. వేలంలో 7మంది పాటదారులు పాల్గొన్నగా పోటాపోటీగా వేలం జరిగింది. చివరకు ఆదోని తాహెర్ బాష రూ.2లక్షల 67 వేలకు పాటపాడి దక్కించుకున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది 43 వేలు లాభం వచ్చిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఫిబ్రవరి 7న గంధము, 8 ఉరుసు, 9 జియారత్ ఉంటుందన్నారు. వేలం పాటలో స్వామి వారి ముని మనుమలు, సత్తార్ సాహెబ్ రోషన్ పీర్ సాహెబ్, మహమ్మద్,హుస్సేన్ సాహెబ్, దాదా పీర్ సాహెబ్,అఫీజ్ రహింతుల్లా సాహెబ్, శంషాద్దీన్ సాహెబ్, రోషన్ సాహెబ్, దర్గా కమిటీ మెంబర్లు,వెంకట రెడ్డి, కృష్ణమూర్తి, నర్సిరెడ్డి,వడ్ల వెంకట రామయ్య, గ్రామ పెద్దలు మల్లికార్జున రెడ్డి, మనోహర్ రెడ్డి, చిన్నయప్ప, నరసింహులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సికిందర్‌పై దాడి అమానుషం : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

బాదితున్ని పరామర్శించిన భాస్కర్ రెడ్డి వర్గం

టిడిపి ముస్లిం నాయకుడు సీకిందర్‌పై దాడి మానుషమని టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాదిరె భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, శ్రీరాములు, రామస్వామి, వడ్డెమాన్ గోపాల్ వేర్వేరుగా ఖండించారు. పట్టణంలోని అమరావతి నగర్‌కు చెందిన సికిందర్‌ను ఆదివారం వారు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. దాడికి సంబంధించిన విషయాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, బిటి శ్రీనివాస్, నారాయణ, శేక్షావలి, సోమశేఖర్ రెడ్డి, మల్లేష్, గిరిధర్, బుద్ధారెడ్డి, తిమ్మప్ప, మహమ్మద్ ఉన్నారు.

సిఎస్ఐ చర్చిల అభివృద్ధికి కృషి

- రాయలసీమ డయస్ సిఎస్ఐ చర్చిల చైర్మన్ రెవరెండ్ డా.పి.ఐసక్ వరప్రసాద్

ప్రజాశక్తి - ఆలూరు

క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు శంకుస్థాపన చేస్తున్న రెవరెండ్ డా.వరప్రసాద్

రాయలసీమ జిల్లాలో ఉన్న సిఎస్ఐ చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని రాయలసీమ డయాస్ సిఎస్ఐ చర్చిల చైర్మన్ డాక్టర్ ఐసక్ వరప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలూరుకు విచ్చేసిన ఆయనకు స్థానిక సిఎస్ఐ చర్చ్ ఫాథర్ రెవరెండ్ దేవదానం, సంఘ సభ్యులు ఘనస్వాగతం పలికారు. పట్టణంలో ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చర్చ్ అవరణంలో షాపింగ్ కాంప్లెక్స్,క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శిలాఫలకాలను ప్రారంభించారు. ఆరాధన కార్యక్రమంలో బిషప్ రెవరెండ్ ఐసక్ వరప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ బిషప్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సిఎస్ఐ చర్చిల అభివృద్ధిపై దృష్టి సారించమ న్నారు. కార్యక్రమంలో బిషప్ సతీమణి భారతి, రాయలసీమ డయస్ ట్రెజరర్ మేరీ సుకుమార్, సంఘ కార్యదర్శి దేవదానం,సలహదారు ఏసు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

నియోజికవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం

తిక్కారెడ్డికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సవాల్

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం అని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ నాయకులు తిక్కారెడ్డికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నా నిధులు మంజూరు లేక చేయలేదని జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖల మార్చామని, ప్రతి గ్రామంలో సచివాలయాలు హెల్త్ క్లినిక్‌లు, ఇళ్ల స్థలాల మంజూరు, గృహాల నిర్మాణాలు, సాగునీటికై ఎత్తిపోతల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

పథకాలు మంజూరు జరిగిందన్నారు. రైతులు పంటలు ఇంటికి చేరిన తర్వాత పనులు లేక ఎక్కువ కూలీల కోసం వలసలు వెళ్ళడం పరిపాటి అన్నారు. ఎమ్మెల్యేగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడం చూడడం లేదా ఎమ్మెల్యే కు కాలు బాగోలేదని, ఎప్పుడూ హైదరాబాద్‌లో ఉంటాడని, ఎమ్మెల్యే టిక్కెట్ పై కుటుంబ సభ్యుల్లో తగాదాలు పడుతున్నారని దుష్ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనం ఆవరణంలోని బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యానికి వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

పాల్గొన్న మాజీ ఎంపీ బుట్టా రేణుక

రుక్మిణి ఉత్సవాల్లో మాజీ ఎంపీ

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

పట్టణంలోని శ్రీ అంబ భవానీ దేవాలయం పరిధిలోని రుక్మిణి పాండురంగ స్వామి 100 సంవత్సరాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం గుడిలో పూజలు నిర్వహించే కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ ఎంపీ బుట్టా రేణుక, భక్తులు పాల్గొన్నారు.

కోళాయి గుంతలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - ఆలూరు

మృతి చెందిన బాలుడు హామన్

మండలంలోని ముద్దనగేరి గ్రామంలో ఆదివారం విషాదం చోటు చేసుకుంది. రెండేళ్ల బాలుడు హామాన్ ఇంటి వద్ద ఉన్న కోళాయి గుంతలో పడి పోవడంతో బంధువులు ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమ్మితం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. ముద్దనగేరి గ్రామానికి చెందిన వాలిమాను ఎమ్మిగనూరు పరిధిలో ఉన్న ముడుమాల గ్రామానికి చెందిన షాకీర్‌తో మూడేళ్ళ క్రితం వివాహం జరిగింది..హమాన్ జన్మించాక భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో కొన్ని రోజులుగా పుట్టినింట్లోనే తల్లి కైరున్ బీ వద్ద షాలిమ కుమారుడు హమాన్ కలసి ఉంటున్నారు. ఆదివారం ఉదయం ఇంటి ముందు హమామ్ ను పడుకోబెట్టి పనులు చేసుకుంటూ ఉండగా దొక్కుంటు వెళ్లి కొళాయి గుంతలో పడిపోయి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గ్రంథాలయ పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలి

గ్రంథాలయం తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గ్రామ పంచాయతీలు గ్రంథాలయానికి చెల్లించవలసిన పన్నులు సకాలంలో చెల్లించి గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా గ్రంథాల య సంస్థ కార్యదర్శి కె ప్రకాష్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రమైన గోనెగండ్లలోని శాఖ గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీల నుంచి సుమారు రూ.5 లక్షల పన్ను బకాయిల ఉన్నాయని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులను కేటాయించి గ్రంథాలయం అదనపు గదుల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారి గిరిబాబు పాల్గొన్నారు.

ఇంక్రిమెంట్లు, అరియర్స్ మంజూరు చేయాలి : ఎంటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

మూడు నెలలుగా నిలిచిపోయిన ఇంక్రిమెంట్లు, అరియర్స్‌ను వెంటనే మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంటిఎఫ్ కార్యదర్శి కోటన్న డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎంటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంగ్త్ వివరాలు ఇప్పటికీ తేలకపోవడంతో మండల విద్యాశాఖ అధికారి పరిధిలోని మున్సిపల్ ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ పే మంజూరు, ఇతర అరియర్స్ బిల్లుల మంజూరు నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయ ంతో వ్యవహరించి మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, దస్తగిరి, మద్దయ్య, బడుగు బసవరాజు, చంద్రమౌళి, ప్రతాప్ రెడ్డి, అనిల్ కుమార్, నూరూల్ హక్, ఆనంద్, జంగం బసవరాజు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

చిరంజీవి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండల పరిధిలోని కలగట్ల గ్రామంలో చిరంజీవి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి సమస్యలపై జాగ్రత్తలు పాటించాలని రోగులకు వివరించారు. ఎమ్మిగనూరు పట్టణంలో శివ సర్కిల్, శివ థియేటర్ పక్కనే చిరంజీవి హాస్పిటల్ ఉందని అందులో కంప్యూటర్‌తో కంటి పరీక్షలు, కుట్లు ఇంజక్షన్ లేకుండా ఆపరేషన్లు, చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు చిరంజీవి హాస్పిటల్ ముఖ్యులు రమేష్, భీమేష్‌లు పాల్గొన్నారు.

గుడ్ సమాతెరియన్ లాస్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఆదోని

34వ రహదారి భద్రతా వారోత్సవాలు 2023 జరుపుకుంటున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో గుడ్ సమాతెరియన్ లాస్‌పై డాక్టర్లకు, నర్సులకు, సెక్యూరిటీ సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె శిశర దీప్తి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎంవి సుధాకర్ రెడ్డి, డాక్టర్ జగదీష్, రవాణా, మెడికల్ సిబ్బంది పాల్గొని రహదారి భద్రతపై తగు సూచనలు చేశారు.

గుడ్ సమాతెరియన్ లాస్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

24న దౌల్తాపురంలో గడపగడపకు..

: గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమును ఈనెల 24న మన మండ లంలోని దౌల్తాపురం గ్రామంలో జరుగుతు ందని వైసీపీ మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. ఆదివారం స్వగ్రామం గుమ్మనూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం హాజరవుతున్నారని, మండలంలోని ప్రజా ప్రతినిధులతో పాటు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసీపీ శ్రేణులను కోరారు.

మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

పేదల ఆరోగ్య రక్షణకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

- ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

పేదల ఆరోగ్య రక్షణకు గ్రామాల్లో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో వైయస్సార్ క్లినిక్ నూతన భవనాన్ని ఆయన సోదరులు వైసిపి నాయకులు వై. సీతారామిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఇరువురికి నాయకులు గజమాల వేసి శాలువతో పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, ఎస్ఐ వేణు గోపాల్ రాజు పీఆర్ డీఈ అశ్వధామ, ఏఈ నర్సింహులు, కల్లుదేవకుంట వైద్య సిబ్బంది, సర్పంచ్ అంజిని, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపీటీసీ సభ్యుడు రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

24న వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని యటకల్లు గ్రామంలో ఈ నెల 24, 25న శ్రీ సుంకులమ్మ ఊరి దేవర పురస్కరించుకుని తాలుక స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న వారు తమ జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. గెలిచిన జట్లకు మొదటి బహుమతి రూ.8,016, రెండో బహుమతి రూ.6, 016, మూడో బహుమతి రూ.3,016లు ఇవ్వడం జరుగుతుందన్నారు. 23న చివరి తేదీ అన్నారు.

నేడు శ్రీ దేవమ్మ అవ్వ నూతన ఆలయ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని మనేకుర్తి గ్రామంలో వెలసిన శ్రీదేవమ్మ అవ్వ నూతన ఆలయ ప్రారంభోత్సవం సోమవారం నిర్వహించనున్నారు. భక్తులు, గ్రామ ప్రజలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

పాఠశాల నూతన 24 గదులు ప్రారంభం

విద్యార్థుల కల సాకారం చేసిన ఎమ్మెల్యే స్థల కేటాయింపులో పీఠాధిపతుల సేవ మరువలేనిది : బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

చినుకులు పడితే చాలు పాఠశాలలోకి అడుగులు వేయాలంటే వణకాల్సిన పరిస్థితి, అదనపు గదులు లేక ఆరుబయట విద్యా భోదనతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలకు శాశ్వత ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. నాబార్డు నిధులతో రూ.4. 38 కోట్లతో నూతనంగా నిర్మించిన 24 గదులను రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి, మహెూపాధ్యాయ రాజా. యస్. గిరియాచార్ చేతుల మీదుగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైసిపి నాయకులు సీతారామిరెడ్డి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాఠశాల సమస్యను వివరించేందుకు ప్రయత్నించడమే కాకుండా ఎన్నో వినతి పత్రాలు అందజేసిన ఫలితం రాలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న వై. బాలనాగిరెడ్డికి వినతి పత్రం అందజేశామని

అధికారంలోకి రాగానే చేసి చూపుతామని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నేడు పాఠశాల ప్రారంభోత్సవం చేసి విద్యార్థులు వారి తల్లిదండ్రుల గుండెల్లో మాట తప్పని మడమ తిప్పని నేత గా స్థానం పొందారని కొనియాడారు. అప్పట్లో సమస్యల పరిష్కారానికి ముందున్న సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైసిపి మండల అధ్యక్షులు జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. రాజా యస్ గిరియాచార్యులు మాట్లాడుతూ విద్యా నిలయమైన మంత్రాలయంలో విద్యాలయాల అభివద్ధికి పీఠాధిప తులు సుభుదేంద్రతీర్థుల సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, ఎంఈవో మోహనుద్దీన్, సర్వ శిక్షా అభియాన్ ఇఇ కర్రెన్న, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సబ్జల్లి, నాయకులు జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన స్థితిలో ఆంధ్రప్రదేశ్ : టిడిపి

ప్రజాశక్తి - హాలహర్వి

మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

వైసిపి మూడేళ్ల పాలనలోనే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి అధ్వాన పరిస్థితుల్లో ఉందని ఆలూరు టిడిపి ఇంచార్జి కోట్ల సుజాతమ్మ తెలిపారు. ఆదివారం మండలంలోని కొక్కరచేడు, బేవినహల్ సాకిబండ గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ముందుగా సాకిబండ ఈశ్వర దేవస్థానం దర్శించుకొని ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామ పంచాయతీ నిధులను మళ్లించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. నిధులు మళ్లించడంతో సర్పంచులు గ్రామాల్లో తలదించుకునే పరిస్థితి నెలకొందన్నారు. మౌలిక సదుపాయాల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు ప్రసాద్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ సుధాకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త వహించాలి

-ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వాహనాల నడుపు సమయంలో వాహన దారులు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త వహించాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సూచించారు. ఆదివారం మంత్రాలయం ఎస్ఐ వేణు గోపాల్ రాజ్ తన సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో వైసిపి నేత వై. సీతారామిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను, ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహన దారులు, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాలు నడుపు వారు తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిభంధనలు పాటిస్తూ తమ వాహనాలను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, వార్డు సభ్యులు కోల్గేట్ రమేష్, వీరారెడ్డి, రామాంజనేయులు, నాయకులు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, చిత్రంలో వైసిపి నేతలు, అధికారులు

రియల్ దందా..

- గ్రామాలను వదలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- వ్యవసాయ భూములను కమర్షియల్‌గా అమ్మకం
- అనుమతి లేని, అక్రమంగా వెంచర్లు వేస్తూ అమ్మకాలు
- మూడుపులతో సరి చేస్తున్న పంచాయతీ, రెవెన్యూ అధికారులు
- రూ. కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రజాశక్తి నందవరం

రియల్ ఎస్టేట్ వ్యాపారం పల్లెలకూ పాకుతోంది. ప్రభుత్వ అనుమతులేకున్నా జోరుగా రియల్ వ్యాపారం సాగిస్తూ, ప్రభుత్వానికి కోట్లల్లో పన్నులు ఎగరేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు ముడుపులు తీసుకొని, అక్రమ వెంచర్ల అనుమతులు గురించి పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. నందవరం మండలంలో కొన్ని గ్రామాల్లో రోజురోజుకూ రియల్ వెంచర్లు విస్తరిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు పొందకుండానే రియల్ వ్యాపారులు వెంచర్లు వేసి అమ్ముకుంటున్నారు. ప్రధానంగా నందవరం, ముగతి, కనకవీడు, నాగలదిన్నె, హాలహర్వి, జగ్గాపురం గ్రామాల్లో వెంచర్లు ఉన్నాయి. వ్యవసాయ పొలాలను రియల్ వ్యాపారులు రూ. కోట్లకు కొనుగోలు చేసి వెంచర్లు వేస్తున్నారు. వెంచర్లు వేసే ముందు కొనుగోలు చేసిన భూమిని అగ్రికల్చర్ నుంచి నాన్ అగ్రికల్చర్ భూమిగా మార్పు చేసుకోవాలి. ముందుగా రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే, తహశీల్దార్ పరిశీలించి, ఈ భూమిపై ఇబ్బందులు లేవని నిర్ధారించుకున్న తరువాతే లే అవుట్స్ అనుమతులను రెవెన్యూ అధికారుల మంజూరు చేస్తారు. తర్వాత లైసెన్స్ కలిగిన ఇంజినీర్‌తో లేఅవుట్ ప్లాన్ తయారు చేయించుకొని, ప్లాన్‌తో పాటు ఇతర డాక్యుమెంట్లను జతచేసి, గ్రామాల్లో అయితే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం లే అవుట్‌కు అనుమతి ఇస్తారు. అనుమతి ఇచ్చినప్పటి నుంచి మూడేళ్ల లోపు లే అవుట్లో రహదారులు, ఫుట్ పాతులు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వెంచర్లు వేసే స్థలంలో పార్కుకు, గుడికి పది శాతం స్థలం వదలడంతో పాటు ప్రధాన రహదారులకు 40 అడుగులు, లింక్ రోడ్లకు 30 అడుగుల మేర స్థలం వదిలి ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయాలు సాగించాలి. కానీ మండలంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో ఎక్కడ ఈ నిబంధనలు పాటించడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆర్థికంగా తాము ఎగాలని చూస్తున్నారు తప్ప నిబంధనలు ఎక్కడ పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో రూ. లక్షల్లో వ్యవసాయ భూములను కొని, అనుమతులు లేకుండానే నిబంధనలను పక్కన పెట్టి రూ. కోట్లల్లో వ్యాపారం చేసుకుంటూ పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ఆదాయాన్ని సంపాం దించుకుంటున్నారు. కానీ ప్రభుత్వానికి కట్టాల్సిన పనులను ఎగవేస్తూ, కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ప్లాట్లు అమ్మగా వచ్చే ఆదాయాన్ని బట్టి 3 నుండి 5 శాతం మేరకు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంచర్లలో ప్లాట్లు కొన్న లబ్ధిదారులు కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్ కాకపోవడం, మరికొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ అయిన పంచాయతీ వాళ్ళు సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో ప్లాట్లుకొని ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి, అనుమతి లేని లేఔట్ లో దారులపై చర్యలు తీసుకొని, రియల్ వ్యాపారుల నుండి ప్రభుత్వానికి పన్నులు కట్టించి, కొన్న లబ్ధిదారులకు సరైన సదుపాయాలు కల్పించాలని కోరుకుంటున్నారు.

నందవరంలో వ్యవసాయ కార్యాలయం వెనుక నూతనంగా వేసిన అనుమతి లేని లే అవుట్

సిఐటియు ఆలిండియా మహాసభలో శ్రీశైలం నాయకులు

ప్రజాశక్తి - శ్రీశైలం

బెంగుళూరులో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో నంద్యాల జిల్లా నాయకులు మునిపాటి చిన్న మారెన్న, శ్రీశైలం మండల సహాయ కార్యదర్శి యం. మల్లికార్జున, హమాలీ నాయకులు మునిపాటి చిన్న ప్రతాప్, ఎస్.మౌలాలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు అల్ ఇండియా కమిటీ సభ్యులుగా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు ఎన్నిక కావడం పట్ల మండల అధ్యక్షులు దర్శనం నాగారాజు, హమాలీ వర్కర్స్ నాగ వెంకటేష్, జి.మల్లికార్జున, గాలేయ్య, పౌలయ్య, నాగేశ్వరరావు, మనోహర్, రంగస్వామి, ఆవులయ్య, శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆందోళనలో 'ఫ్లెక్సీ' యజమానులు

- 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం - ప్రత్యామ్నాయం చూపని సర్కారు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఫ్లెక్సీ వ్యాపారాలపై దెబ్బ పడనుంది. ఈ నెల 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం విధించడంతో ఫ్లెక్సీ దుకాణాల యజమానులు ఆందోళనలో పడ్డారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకపోవడంతో ఆ రంగం భవిష్యత్తు అయోమయంగా మారనుంది...

ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆగస్టు 26న విశాఖపట్నం ఎయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'పార్లే ఫర్ ది ఓషన్స్' సంస్థతో ఎంఒయు సందర్భంగా ప్రసంగిస్తూ ఆ వేదిక నుంచే రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించారు. ప్లాస్టిక్ కాలుష్యం నియంత్రణలో గుడ్డలతో చేసిన ఫ్లెక్సీలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే పలు కారణాలతో ఆ నిషేధాన్ని ఈ నెల 26 నుంచి అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నంద్యాల నగరంలోనే ఫ్లెక్సీలను ప్రింట్ చేసే మిషన్లు, ప్రింటింగ్, డిజైనింగ్‌పై ఆధారపడి నగరంలో 100 మంది వరకూ జీవిస్తున్నారు. జిల్లాలోని ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ వంటి పట్టణాల్లోనూ ఈ ఫ్లెక్సీ రంగం విస్తరించింది. జిల్లా వ్యాప్తంగా ఈ రంగంపై ఆధారపడి దాదాపు 300 మంది వరకూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ ఫ్లెక్సీల ప్రింటింగ్ కోసం ప్లాస్టిక్‌లో ఒక రకమైన పాలీ వినైల్ క్లోరైడ్ (పివిసి) షీట్లను ఉపయోగిస్తున్నారు. పెరుగుతున్న ఫ్లెక్సీల వ్యాపారానికి అనుగుణంగా రూ.లక్షలు పెట్టి కొత్తగా ప్రింటింగ్ మిషన్లు కొని వ్యాపారాలు పెట్టుకున్నారు. ప్రింటింగ్ కోసం వాడే షీట్లు, కెమికల్స్ కోసం కూడా రూ.లక్షల పెట్టుబడి పెట్టారు. ప్లాస్టిక్ వాడకూడదన్న ప్రకటనలో ప్రస్తుతం వ్యాపారుల దగ్గర ఉన్న పివిసి షీట్లు, కెమికల్స్ నిరుపయోగంగా మారనున్నాయి. ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని, దిగుమతి చేసుకున్నా దాని విలువ ప్లాస్టిక్ ఫ్లెక్సీల ముడి సరుకు కంటే 200 శాతం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న మిషన్లు ఏవీ క్లాత్‌పై ప్రింట్ వేయడానికి పనికి రావని, మొత్తం మిషన్లన్నీ మార్చేయాల్సి వస్తుందని అంటున్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలను బ్యాన్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను చూపకపోవడంతో యజమానుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ప్లాస్టిక్ బ్యాన్ చేసాకా ఫ్లెక్సీల కోసం ఏ వాడాలన్న దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని యజమానులు అంటున్నారు. నిషేధం అమల్లోకి వచ్చేలోగా ప్రభుత్వం ఏదో ఒక విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని కొందరు నాయకులు హామీ ఇచ్చినా ప్రభుత్వం ఆ వైపుగా చర్యలేమీ చేపట్టకపోవడంతో ఫ్లెక్సీ రంగం భవిష్యత్తు అయోమయంగా మారింది. ఆ రంగంపై ఆధారపడి బతికే వ్యాపారులు, కార్మికులపై ప్రభావం పడనుంది.

అప్పు చేసి మరీ...

రాజకీయాల్లో చిన్న స్థాయి నాయకులు కూడా వివిధ సందర్భాల్లో ఫ్లెక్సీలు వేయించుకుంటుండటంతో ఫ్లెక్సీల వ్యాపారానికి గిరాకీ పెరిగింది. దీంతో చాలా మంది నిరుద్యోగులు అప్పులు చేసి మరీ ఫ్లెక్సీ ప్రింటింగ్ ల్యాబ్‌లు నెలకొల్పారు. రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ రుణాలుగా తీసుకున్నారు. ఉన్న ఫలంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీ ప్రింటింగ్‌పై బ్యాన్ విధించడంతో ఈ అప్పులు ఎలా తీర్చుకోవాలన్న ఆందోళన కొందరు వ్యాపారుల్లో నెలకొంది.

భారీగా జరిమానాలు

ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం అమల్లోకి వచ్చిన తరువాత ప్లాస్టిక్ ఫ్లెక్సీ దొరికితే దుకాణదారులకు భారీగా జరిమానాలు విధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఒక చదరపు అడుగు ప్లాస్టిక్ ఫ్లెక్సీ దొరికినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి రానుంది. మొదటి సారి దొరికితే రూ.50 వేలు, రెండోసారి దొరికితే రూ.లక్ష జరిమానాతో పాటు దుకాణాన్ని కూడా సీజ్ చేస్తామని అధికారులు చెబుతున్నారు.

ముచ్చుమర్రి నుంచి కెసికి నీరు విడుదల

ప్రజాశక్తి - పగిద్యాల

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేసినట్లు డిఇ శకుంతల ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడారు. కెసి కెనాల్ ఇఇ తిరుమలేశ్వర రెడ్డి సూచన మేరకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి 490 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. శనివారం ఒక పంపు నుండి 245 క్యూసెక్కులు, ఆదివారం మరో పంపు నుండి 245 క్యూసెక్కుల నీటిని విడదల చేసినట్లు తెలిపారు.

ఎత్తిపోతల పథకం నంచి నీరు ప్రవహిస్తున్న దృశం

ప్రశాంతంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష

- 16,234 మంది అభ్యర్థులు హాజరు
- 1,097 మంది గైర్హాజరు - పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో ఆదివారం కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి మాస్ కాపింగ్, అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి సందర్శించి అభ్యర్థులు రాస్తున్న పరీక్షను పర్యవేక్షించారు. కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అభ్యర్థులందరినీ స్క్రీనింగ్ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మహిళా అభ్యర్థుల ఫ్రిస్కింగ్‌కు ప్రత్యేక తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి సెంటర్ వద్ద పది మంది సిబ్బంది, ఒక ఎస్ఐ, సిఐను నియమించారు. డిఎస్పిలతో క్షేత్రస్థాయిలో ఎస్‌పి పర్యవేక్షించారు.

న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షను పరిశీలించి బయటికి వస్తున్న

ప్రమాదమని తెలిసినా.. పొట్టకూటి కోసం..

- ఉన్న ఊర్లో పనులు కరువు - పనుల కోసం ఒక్కో ఆటోలో 30 మంది దాకా ఇతర ప్రాంతాలకు..
- రెక్కాడితే గానీ డొక్కాడని వ్యవసాయ కూలీలు

ప్రమాదకరంగా టాప్ పై ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

వ్యవసాయ కూలీలు రోజు వారిగా పనులకు వెళ్లి ఆ వచ్చిన డబ్బులతో జీవనం సాగించే కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల్లో చాలా ఉన్నాయి ప్రతిరోజు రెక్కాడితేనే గానీ డొక్కాడని కష్టజీవులకు ఉన్న ప్రాంతంలో పనులు లేక ప్రమాదకరమని తెలిసినా ఆటోలో పరిమితికి మించి టాప్ పైన కూర్చుని కూలికి వెళ్లక తప్పడం లేదు. పాలక ప్రభుత్వాలు 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ జరుపుకుంటున్నా పేదల జీవితాల్లో మార్పు తేవడంలో ఏ ప్రభుతాలూ కృషి చేయడం లేదు. బండి ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో రెండు కార్లకు సాగునీరు ఇస్తున్నారు. వరి నాట్లు వేసేందుకు బిహారి, కలకత్తా, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి కూలీలు వస్తుండడంతో ఇక్కడి వ్యవసాయ మహిళా కూలీలకు పనులు కరువయ్యాయి. దీంతో ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళుతున్నారు. మండలంలోని జిసి పాలెం, జి.లింగాపురం, నారాయణపురం, రామాపురం, సింగవరం, సోమయాజులపల్లె గ్రామాలకు చెందిన వ్యవసాయ కూలీలు ప్రతిరోజు పొరుగున ఉన్న గడివేముల, మిడుతూరు, పాములపాడు మండలాల్లో మిర్చి కోత, పత్తి తీసేందుకు వందలాది మంది ఆటోల్లో పరిమితికి మించి ప్రమాదకరమైన ప్రయాణం చేస్తూ వెళ్తున్నారు. ఒక్కో ఆటోలో దాదాపు 30 మంది నుంచి 35 మంది దాకా ప్రమాదకరంగా వెళుతుంటారు. మండలం నుంచి రోజుకు దాదాపు 400 మంది దాకా ఇతర ప్రాంతాలకు పనుల కోసం వెళ్తున్నారు. రోజుకు 300 నుంచి 400 రూపాయల వరకు కూలి వస్తుందని, ఆటోలకు రూ.20 ఇస్తామని కూలీలు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాలలో చాలాసార్లు వ్యవసాయ కూలీలు మరణాలు సంభవించడం, వికలాంగులుగా మారుతున్న ఘటనలు నిత్యం జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇలాంటి వలసలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక పాలసీ తేవాలి

వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక పాలసీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలి. జీవిత బీమా, దినసరి వేతనం వారి పిల్లల విద్య, వారి కుటుంబాల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ప్రమాదాల్లో మరణించిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక జీవిత బీమా పాలసీని కల్పించాలి.

వృకాసం మండల అధ్యక్షుడు సుబ్బారాయుడు.

వ్యవసాయ కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

వ్యవసాయ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. వ్యవసాయ కూలీల కోసం, వారి పిల్లల చదువుల కోసం ప్రత్యేక ప్యాకేజీని తీసుకురావాలి. కూలీల వలసలను ఆపాలి. ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ కార్మికులను గుర్తించి వారి సంక్షేమానికి పాటుపడాలి.

వృకాసం మండల కార్యదర్శి ఎం.డేవిడ్.

మాట్లాడుతున్న నాయకులు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - గడివేముల

ఆటో ట్రాలీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.లక్ష్మణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడివేముల మండలంలోని ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు చేరిన సందర్భంగా సిఐటియు జెండాను ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి. లక్ష్మణ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో, ట్రాలీ డ్రైవర్ల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలన్నారు. రోడ్డు రవాణా రంగం భద్రతా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్లపై పోలీసు, ఆర్టీవో అధికారుల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు టాక్స్‌ల పేరుతో మోయలేని భారాలు వేస్తున్నాయని చెప్పారు. రాబోయే కాలంలో ఆటో డ్రైవర్లు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, షేక్ బాబు, శివుడు, అస్లాం భాష, స్వామన్న, ప్రభాకర్, నారాయణ, శ్రీరాములు, పెద్దన్న, నారాయణ, సుబ్బారావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి - బేతంచర్ల

రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం సూర్యచంద్రుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, సిపిఐ మండల కార్యదర్శి వై భార్గవ్ హాజరై మాట్లాడారు. అనంతరం ఏఐటియుసి గ్రామ కమిటీ గౌరవాధ్యక్షులు, సలహాదారులుగా సురేంద్ర, ఇమ్మానుయేలు, అధ్యక్ష కార్యదర్శులుగా లక్ష్మణ్, కాశీం, కోశాధికారిగా రాజు, ఉపాధ్యక్షులుగా షేక్షావలి, సెంట్రింగ్ రాజు, సహాయ కార్యదర్శిగా ఆలీ, చిరంజీవిలను ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న నాయకులు

డ్రెయినేజీల సమస్య పరిష్కరించాలి

- లేనిపక్షంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తాం
- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మున్సిపాలిటీ పరిధిలోని రామలక్ష్మి కొట్టాలలో డ్రెయినేజీల సమస్యను వారం రోజుల్లో అధికారులు పరిష్కరించాలని, లేకుంటే సంబంధిత కాలనీ వాసులతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ హెచ్చరించారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 20వ వార్డు టిడిపి కౌన్సిలర్ హుస్సేన్ భాషతో కలిసి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ రామలక్ష్మి కొట్టాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. డ్రెయినేజీ సరిగా లేదని, దోమలు ఎక్కువై అంటువ్యాధులు ప్రబలుతున్నాయని కాలనీవాసులు అఖిలప్రియ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని గ్రామాలలో కొంత బాగుందని, ఇక ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో డ్రెనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారులు ఒకరోజు ఈ కాలనీలో ఉంటే వారికి పరిస్థితి తెలుస్తుందన్నారు. వారం రోజుల్లోగా రామలక్ష్మి కొట్టాలలోని సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టరేట్ ఎదుట తాను ధర్నాకు దిగుతానని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి పసల రాము యాదవ్, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చాంద్ భాష, నాగాంజనేయులు, అనంత రామ సుబ్బారెడ్డి, గుండా మనోహర్, అబ్దుల్ సలాం, టిడిపి మహిళ నాయకురాలు నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ అధికారితో ఫోన్లో మాట్లాడుతున్న అఖిలప్రియ

లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే

ప్రజలు తిరగబడతారు : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే ప్రజలు తిరగబడతారని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. నారా లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఈ నెల 27న పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తానని ప్రకటించిన వెంటనే వైసిపి వెన్నులో వణుకు పుట్టిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పాదయాత్రకు అనుమతులు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకునిగా ఉన్నప్పుడు 341 రోజులు 3600 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని, జగన్‌కు ఒక న్యాయం మిగతా పార్టీలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు లోకేష్ పాదయాత్ర కోసం ఎదురుచూస్తున్నారని, పాదయాత్రను అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జహిద్ హుస్సేన్, వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, వార్డు మెంబర్ లాయర్ నాగేంద్ర రెడ్డి, నాయకులు రాయలసీమ సలాం, బొబ్బల మద్దిలేటి రెడ్డి, వెంకటాపురం గడ్డం నాగేశ్వర రెడ్డి, ఆకుమల్ల పక్కిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

జగనన్న గృహాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - ప్యాపిలి

జగనన్న ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ నెల 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న, టిడ్కో గృహ ఇండ్ల లబ్ధిదారుల కష్టాలు తెలుసుకోవడానికి సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్యాపిలి పట్టణ సమీపంలోని జగనన్న కాలనీని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 బాత్ రూమ్‌లకు కూడా సరిపోవని, 5 లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెబుతున్నా ఇసుకను కర్నూలులో రూ.4 వేలు, ప్యాపిలిలో రూ.8 వేలకు అమ్ముతున్నారని, ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వమని ప్రశ్నించారు. వచ్చే నెల 22న విజయవాడలో రాష్ట్ర మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, మహిళా సమైక్య నియోజకవర్గ నాయకురాలు సుగుణమ్మ పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నల్లగట్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమం, అభివృద్ధి గురించి తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, సర్పంచి రామకృష్ణ, వైసిపి నాయకులు విజయ చంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఓబులంపల్లి నాయకులు రామ్మోహన్ రెడ్డి, కోట కందుకూరు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు నంద్యాలలోని వైఎస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కుటీర నిర్మాణ పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్మిస్తున్న గణేష్ సదంలోని గదికి (కుటీర నిర్మాణ పథకం) హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన కెఎస్ నాగభూషణం రూ. 10 లక్షలు విరాళంగా దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ హెచ్ వెంకటేష్‌కు ఆదివారం అందజేశారు. దాతకు దేవస్థానం శేష వస్త్రాలను, ప్రసాదాలను అధికారులు అందజేశారు.

విరాళం అందజేస్తున్న దాత

నిర్మాణం జరుగుతున్న ఇండోర్ స్టేడియం పనులు

శరవేగంగా ఇండోర్ స్టేడియం నిర్మాణం

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలంలో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు రెండు నెలల క్రితం జెడ్పిటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మలేశ్వరి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డితో పాటు మరి కొంతమంది వైసిపి నాయకులు ఎంతో ఆర్భాటంగా ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను ప్రారంభించారు. రూ.1.19 కోట్లు వ్యయంతో స్టేడియం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెల ఫిబ్రవరి లేదా మార్చికల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ముమ్మరంగా పనులు చేపడుతున్నారు. ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులు వేగంగా జరుగుతుండంతో మండలంలోని షటిల్, కబడ్డీ క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా సంఘమిత్ర వార్షికోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలోని ప్రథమ నంది క్షేత్రంలోని వైయస్సార్ కళ్యాణ మండపంలో స్థానిక సంఘమిత్ర 29వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ప్రచురణ సమన్వయకర్త వడ్డీ విజయసారథి జ్యోతి ప్రజ్వలన చేసి ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. సంఘమిత్ర అధ్యక్షులు కర్నాటి నాగ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కార్యదర్శి చిలుకూరు శ్రీనివాస్ కార్యదర్శి నివేదిక వినిపించారు. కార్యక్రమంలో రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి, డాక్టర్ సత్యశివ సుందరి, జ్యోతి మెడికల్స్ శివ శంకర్ రెడ్డి, సౌజన్యా హీరో అధినేత చిరంజీవి రెడ్డి, డాక్టర్ బుడ్డా శ్రీకాంత్ రెడ్డి, మేడా మురళీ ధర్, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, ప్రచార ప్రముఖ్ చింతల పల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం స్టార్టర్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్లలోని డేగల పేటలో తాగునీటి పథకంకు సంబంధించి విద్యుత్ స్టార్టర్‌కు మరమ్మతులు పూర్తి చేసినట్లు ఉప సర్పంచ్ బసాపురం ఇంతియాజ్ ఆదివారం పేర్కొన్నారు. కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు సమస్యను తక్షణమే పరిష్కరించామని తెలిపారు.

మరమ్మతులు చేస్తున్న దృశ్యం

చేతి వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- 30న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్

ప్రజాశక్తి - నందికొట్కూరు

చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, వృత్తిదారుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం నందికొట్కూరులోని కొత్త బస్టాండ్ దగ్గర నంది జూనియర్ కళాశాలలో రజక వృత్తిదారుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పి.విజయ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.గురుశేఖర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ సి.వెంకటేశ్వర్లు, వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు. మాట్లాడారు. రాష్ట్రంలో 1 కోటి 70 లక్షల మంది చేతి వృత్తిదారులు వృత్తులపై ఆధారపడి

మాట్లాడుతున్న గురుశేఖర్

జీవిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించకుండా మోసం చేస్తుందని విమర్శించారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తుల నుండి చేతి వృత్తిదారులను దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చే వివిధ పథకాలను రద్దు చేసి, బడ్జెట్‌లో కోత విధిస్తూ వృత్తిదారులను దగా చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులను కూడా వృత్తిదారుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదని, బిసి సబ్ ప్లాన్ 35 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి ఆ నిధులు కూడా ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించి వృత్తిదారులకు అన్యాయం చేసిందన్నారు. ఈ మోసపూరిత చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ నెల 30న విజయవాడలో జరిగే రాష్ట్ర వృత్తిదారుల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎఐటియుసి జిల్లా నాయకులు రమేష్, రఘురామమూర్తి, బియస్పి జిల్లా నాయకులు స్వాములు, బీసీ సంక్షేమ సంఘం తాలూకా నాయకులు బి నాగేశ్వర్, మాల మహానాడు తాలుక నాయకులు చరణ్, చేనేత కార్మిక సంఘం నాయకులు కోటి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకురాలు రంగమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్షులు జయరాణి మాట్లాడారు. సమావేశంలో వృత్తిదారుల సంఘం నాయకులు శివశంకర్, శివకూమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కన పెట్టాయని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ విమర్శించారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు ఎన్ స్వాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మేధావులపై, ప్రజాతంత్ర వాదులపై, దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చింటే ఫ్యాక్టరీలు వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగేవని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఇంటి, చెత్త పన్నుల పేరుతో ప్రజల మీద భారాలు మోపి ఇబ్బందులపాలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ నాయకులు మంజుల, ఏ.సురేంద్ర, డి.రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్

బ్యారేజీ కమ్ బ్రిడ్జితోనే రాయలసీమ సస్యశ్యామలం

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి
- చలో సిద్దేశ్వరంను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పాములపాడు

కల్వకుర్తి-నంద్యాల వరకు జాతీయ రహదారిలో భాగంగా సిద్దేశ్వరం నుండి సంగమేశ్వరం వరకు శ్రీశైలం బ్యాక్ వాటర్‌పై నిర్మిస్తున్న తీగల బ్రిడ్జికి బదులు బ్యారేజీ కం బ్రిడ్జిని నిర్మిస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం పాములపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఊయల బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.1200 కోట్లు నిధులు మంజూరు చేసిందని, అంతకంటే తక్కువ ఖర్చుతో బ్యారేజీ, బ్యారేజీ పైన బ్రిడ్జి నిర్మించవచ్చన్నారు. బ్యారేజీ నిర్మించినట్లయితే శ్రీశైలంలో నీటిమట్టం తగ్గినప్పటికీ నీటిని 70 టిఎంసిలు నిల్వ ఉంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నీటి ద్వారా రాయలసీమకు సాగునీరు అందించేందుకు సాధ్యపడుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ బ్యారేజీను సాధించుకునేందుకు ఈ నెల 28న చలో సిద్దేశ్వరం కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎల్లయ్య, జిఎం రవి, బుచ్చిరెడ్డి, శంకర్ రెడ్డి, నాగేశ్వరరావు, పుల్లయ్య, రైతులు పాల్గొన్నారు. **నందికొట్కూర్ :** సిద్దేశ్వరం వద్ద బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మిస్తే 70 టిఎంసిల నీటిని నిల్వ చేసుకోవచ్చని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి స్వగృహంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.s ార్యక్రమంలో గూడూరు రవికుమార్ రెడ్డి, చిన్న సుంకన్న, నాగన్న, చట్ట మురళి, లాయర్ మధు, సాయి, శివ, రాంబాబు నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - అవుకు

పట్టణంలోని ఈబీసీ కాలనీకి చెందిన సాయి సుజాత(20)ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సాయి సుజాత గత ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని, పలు ఆస్పత్రులలో చూపించుకున్న ఆరోగ్యం బాగా కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆమె తల్లి శారద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మృతి చెందిన సాయి సుజాత

అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ కన్వీనర్‌గా మద్దయ్య యాదవ్

ప్రజాశక్తి - బనగానపల్లె

అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని జోలాపురం గ్రామానికి చెందిన జి.మద్దయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం నంద్యాలలోని పద్మావతి నగర్‌లో ఉన్న శ్రీ కృష్ణ టెంపుల్‌లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేషఫణియాదవ్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, కర్నూలు జిల్లా అధ్యక్షులు సింధు నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మద్దయ్య యాదవ్‌ను బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మద్దయ్య యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గతంలో ఉన్న కమిటీలను రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని గ్రామాలలో, మండలాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ నాయకులు పాండురంగ యాదవ్, కోవెలకుంట్ల బాలు యాదవ్, బాల వీరభద్రుడు యాదవ్, ఎర్రగుడి గణ మద్దిలేటి యాదవ్, భీమునిపాడు పాపన్న యాదవ్, సంజామల చల్లా మోహన్ యాదవ్, రాళ్ల కొత్త శంకర్ యాదవ్, పలుకూరు శ్రీనివాసులు యాదవ్, రాం పుల్లయ్య యాదవ్, ఫతే నగరం లక్ష్మయ్య యాదవ్, సుబ్బ కృష్ణుడు యాదవ్, కటికవానికుంట పిల్లి నాగయ్య యాదవ్, కొంగని పవన్ కుమార్ యాదవ్, నందవరం పిబీ గణేష్ యాదవ్, వై.బాల వెంకటేశ్వర్లు యాదవ్, ఎన్. బాల వెంకటేశ్వర్లు యాదవ్, బాదుల్లా యాదవ్,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

దళితులను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి : వై.ఆశీర్వాదం

ప్రజాశక్తి - శ్రీశైలం

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం ఆలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పెట్టారని దళితులను సాంఘిక బహిష్కరణ చేసి, దారికి అడ్డంగా ముళ్లకంచె వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొమరం భీం అల్లూరి చెంచు. గిరిజన సంఘాల గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుండిపెంట గ్రామంలోని భగత్ సింగ్ గ్రంథాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు దళితుల పట్ల వివక్షత చూపిస్తున్నాయని అన్నారు. ఈ దారుణంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి చట్ట పరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వై.శీను, బెనహర్, ఎస్కే వలి, సమద్, బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ కొనసాగించాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్‌ను కొన సాగించాలని, నిధులను దారి మళ్లించకుండా ఎస్సీ, ఎస్టీలకు ఖర్చు పెట్టాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు కే.రంగమ్మ, ఆర్.జయరాణి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కొనసాగించాలని నేడు జిల్లా అంతటా అన్ని మండలాల్లో ప్రభుత్వ అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం జై కిసాన్ పార్కులో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

మాట్లాడుతున్న రంగమ్మ, జయరాణి

యాగంటి ఉమా మహేశ్వర స్వామి దీక్ష స్వీకరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

యాగంటి ఉమామహేశ్వర స్వామి దీక్షను పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యుడు కాటసాని రామభూపాల్ రెడ్డి ఆదివారం స్వీకరించారు. దేవస్థానంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివదీక్షను ఎమ్మెల్యే స్వీకరించారు. మహాశివరాత్రికి దీక్ష విరమిస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1991 నుంచి యాగంటి శివమాల దీక్షను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, ఉమా మహేశ్వర నిత్యాన్నదాన సత్రం ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, ఆర్కియాలజీ అధికారి శ్రీనివాసులు, రామచంద్ర రెడ్డి, పాతపాడు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ పూజారులు మహేశ శర్మ, సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు అరెస్టు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని ప్రాతకోట గ్రామానికి చెందిన టిడిపి నాయకులను ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున ఆదివారం అరెస్టు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రాతకోట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, పలుచాని జనర్ధనరెడ్డిలు పోలీస్ విధులకు ఆటంకం కలిగించి, దురుసుగా ప్రవర్తించినందుకు అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు పేర్కొన్నారు.

మందలూరులో విద్యుత్ ఆధునీకరణ పనులు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని మందలూరు గ్రామంలో విద్యుత్ ఆధునీకరణ పనులు చేపట్టినట్లు ఏఈ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 10 సంవత్సరాల నుంచి 25 విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన పరికరాలు కేబుల్ దెబ్బతినడంతో సమస్యలు వస్తున్నాయన్నారు. దీంతో కొత్త కేబులు పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో ఎక్కడైనా పాత కేబుల్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లయితే దశలవారీగా కొత్త కేబుల్ పరికరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మందలూరు గ్రామంలో కొత్త పరికరాలు కేబుల్ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ అధికారులు

రుద్రవరం మండలంలో

రికార్డు స్థాయిలో వరి సాగు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలంలోని పలు గ్రామాలలో రికార్డు స్థాయిలో రబీ సీజన్లో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు. తెలుగు గంగ ప్రధాన కాలువ కింద సాగునీరు పుష్కలంగా పారుతుండడం, అలాగే చెరువుల్లో నీరు సమృద్ధిగా ఉండటంతో పాటు వరి పంటకు మంచి గిట్టుబాటు ధర ఉండడంతో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు. రుద్రవరం మండలంలోని తెలుగు ప్రధాన కాలువ, చెరువుల కింద ఖరీఫ్ సీజన్లో దాదాపు 20 వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం రబీ సీజన్లో దాదాపు 15 వేల ఎకరాలలో రైతులు వరి పంట సాగు చేశారు. గత ఏడాది వాతావరణ మార్పులు, తుఫాను కారణంగా రైతులు సాగు చేసిన వరి పంట దెబ్బతినడంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు అరకొరగా పంటలు సాగు చేశారు. వాతావరణం అనుకూలించడంతో పాటు వరి పంట దిగుబడులు సమృద్ధిగా వచ్చాయి. ప్రస్తుతం వరి బస్తా రూ.2100 ధర పలుకుతుండడంతో రైతులు వరి పంటను జనవరిలోపే సాగు చేయాల్సి ఉండగా ఫిబ్రవరి వస్తున్నా వరి సాగు చేస్తున్నారు.

వరి నాట్లు వేస్తున్న కూలీలు

రబీలో రైతులకు ఎరువుల కొరత రానివ్వం

రబీ సీజన్లో రైతులు ఎంతో ఆశతో వరి పంట సాగు చేస్తున్నారు. రైతులకు ఎరువుల కొరత రానివ్వం. ఎరువుల దుకాణం యజమానులు రసాయనిక పురుగు మందులను అధిక ధరలకు విక్రయించినా, కల్తీ మందులు అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రైతు భరోసా కేంద్రాలలో యూరియా, డిఏపి ఎరువులను అందుబాటులో ఉంచాము.

రుద్రవరం మండల వ్యవసాధికారి బి.జ్యోతి.

మూత్రపిండాల జబ్బుల పట్ల అప్రమత్తత అవసరం

- వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, కీర్తి రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

మూత్ర పిండాల జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ యూరాలజీ నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రముఖ నెఫ్రాలజీ నిపుణురాలు డాక్టర్ కీర్తి రెడ్డి తెలిపారు. ఐఎంఎ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ కిడ్నీ కేర్ ఆసుపత్రి నిర్వహణలో, ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జప్రుల్ల, డాక్టర్ చంద్రశేఖర్‌ల పర్యవేక్షణలో అరిష్టో కంపెనీ సౌజన్యంతో కిడ్నీ జబ్బులపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అరుదైన మూత్రపిండాల శస్త్ర చికిత్సలను, మూత్ర పిండాల జబ్బులు ముందస్తు జాగ్రత్తలపై మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ వైద్య వైద్య పూర్తి చేసిన తర్వాత సేవలు అందించే క్రమంలో భాగంగా నిరంతరం వైద్య విజ్ఞానంలో వస్తున్న మార్పులను, ఆధునిక విధానాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంటుందన్నారు. అనంతరం వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, కీర్తి రెడ్డిలకు జ్ఞాపికలు ఐఎంఏ తరపున అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి డాక్టర్ అనిల్, వైద్యులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కీర్తి రెడ్డి

అధికార పార్టీ తొత్తుగా ముచ్చుమర్రి ఎస్ఐ : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూరు

ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున ప్రజల కోసం పని చేయాల్సింది పోయి అధికార పార్టీ నాయకులకు తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటని టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పగిడ్యాల మండలంలోని టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్ రెడ్డి, పలుచాని జనర్ధన్ రెడ్డిని ఉదయం 6 గంటలకు ఎలాంటి అవగాహన లేకుండా అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. సమావేశంలో వీరం ప్రసాద్ రెడ్డి, షకీల్ అహ్మద్, గిరీశ్వర్ రెడ్డి, జై సూర్య, ఓబుల్ రెడ్డి, మూర్తి జావలి, కళాకారు, నిమ్మకాయల మోహన్, ప్రభు కుమార్, బ్రహ్మయ్య, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

డోన్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరేస్తాం

ప్రజాశక్తి - ప్యాపిలి

రానున్న ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వరరావు యాదవ్, వలసల రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అగ్రహారం వీధిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యవసర సరుకులతో సహా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చెప్పారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని, కావున ఈ ప్రభుత్వానికి ప్రజలేబుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సిఎం శ్రీనినివాసులు, రాఘవేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, రాంమోహన్, రామసుబ్బయ్య, సుంకయ్య, ఖాజాపీర్, సుదర్శన్, మధు, రామాంజినేయులు, నాగేంద్ర, సుధాకర్, విష్ణు, సుదర్శన్, అబిలాష్ రెడ్డి, మల్లికార్జున, బ్యాంకు శీను, గోపాలరెడ్డి, పాల్గొన్నారు. **బేతంచర్ల :** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య విమర్శించారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండలంలోని ముద్దవరం గ్రామంలో స్థానిక మండల నాయకులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, మాజీ ఎంపీటీసీ జాకిర్ల బేగ్, డోన్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్రమల నాయుడు, మండల ఉపాధ్యక్షుడు నిజాం గారి రామనాథం, వాణిజ్య కమిటీ అధ్యక్షుడు రేగటి భీమారెడ్డి, లోకేష్ గౌడ్, నంద్యాల మధు, బేతంచెర్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు, చింతకాయల విజయ్ కుమార్, సెటిల్మెంట్ శెట్టి, వాసు, కాలాల అంజి, రమేష్, వీరభద్రుడు, పుల్లయ్య పాల్గొన్నారు.

ప్యాపిలి : అగ్రహారం వీధిలో ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బేతంచెర్ల : ముద్దవరం గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

గాయపడిన లక్ష్మీ నారాయణ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని సంతజుటూరు-బండి ఆత్మకూరు మధ్యన ఉన్న కెసి కెనాల్ వారాధి వద్ద ఒక స్కూటరు, బైక్ ఢీకొన్న ఘటనలో లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. వివరాలు... లక్ష్మీనారాయణ కూరగాయల వ్యాపారం చేసి జీవనం సాగించేవాడు. ఆదివారం బండి ఆత్మకూరు సంతలో కూరగాయలు అమ్ముకొని ఇంటికి వెళ్తుండగా సంత జుటూరు నుండి బండి ఆత్మకూరు గ్రామానికి వెళ్తున్న బైక్ ఢీకొట్టింది. దీంతో తల, ముఖము భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన లక్ష్మీనారాయణ 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి - సిరివెళ్ల

ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపడుతున్నట్లు వీరారెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ మందాల రాధిక శివా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగ్గింగ్ మందు ద్రావణంతో గ్రామమంతా స్ప్రే చేయించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె తెలిపారు.

కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల పదవీకాలం పెంపు పట్ల హర్షం

రామ సుబ్బయ్య

పాములపాడు : వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల పదవీకాలం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ పదవీ కాలం పెంచడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపిని తరిమికొట్టాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - డోన్

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి. వెంకప్ప అన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని ఎంఇఒ కార్యాలయం ఆవరణంలో ఐఎఫ్‌టియు డివిజన్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కె.రంగనాయకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జి.వెంకప్ప, కె.రంగనాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో కార్మిక శ్రామిక వర్గంపై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేటు కంపెనీలకి కొమ్ము కాస్తూ ప్రజా వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు డివిజన్ కార్యదర్శి మద్దులు, టౌన్, మండల నాయకులు మల్లికార్జున, మునీంద్ర, రాజు, హరి, గోపాల్, కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జి. వెంకప్ప